# 13. Hill Festival



**Hill Festival celebrations**




**Hill Festival celebrations**



**Hill Festival celebrations**




**Hill Festival celebrations rally**







**Hill Festival celebrations rally**

# TIRUMALA ENGINEERING COLLEGE

**An ISO 9001:2015 Certified Institution, Accredited by NAAC & NBA**

**( Approved by AICTE, New Delhi & Affilliated to JNTU, Kakinada)**

**Jonnalagadda, Narasaraopet, Guntur Dist. - 522601web : www.tmecnrt.org Email : tecnrt@gmail.com**



**Hill Fwstival celebration by honorable minister Dr. K.S.P.Rao**




**Hill Festival celebrations rally**




**Hill Festival celebrations rally**



**Hill Fwstival celebration by honorable minister Dr. K.S.P.Rao**




**Hill Fwstival celebration by honorable minister Dr. K.S.P.Rao**



TIRUMALA ENGINEERING COLLEGE
An ISO 9001:2015 Certified Institution, Accredited by NAAC & NBA
( Approved by AICTE, New Delhi & Affilliated to JNTU, Kakinada)
Jonnalagadda, Narasaraopet, Guntur Dist. - 522601web : www.tmecnrt.org Email : tecnrt@gmail.com

# కొండ పండుగకు భారీ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న కళాశాల, పాఠశాలల విద్యార్థులు


మాట్లాడుతున్న స్పీకర్ కోడెల శివప్రసాదరావు

ప్రజాశక్తి – నరసరావుపేట

కోటప్పకొండ పండగను (హిల్ ఫెస్టివల్) జయప్రదం కోరుతూ నరసరావు పట్టణంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాల నుంచి పట్టణంలోని ప్రధాన వీధులగుండా ఒంటెలు, గుర్రాలు, కోలాటాలు, దప్పుల నృత్యాలు, విచిత్ర వేషధారణలతో భారీ ర్యాలీగా కోడెల స్టేడియానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన హిల్ ఫెస్టివల్ అవగాహన సభకు ఆర్డిఓ శ్రీనివాసరావు, కమిషన్ భానుప్రతాప్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఈ రోజు నిర్వహించిన పండగ ర్యాలీ ఇక్కడ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను అలరింపజేస్తునాయన్నారు. పర్యావరణానికి పెద్దపీట వేసి కోటప్పకొండ పండగను నిర్వహించడం స్పీకర్ కోడెలకే సాధ్యమ కొనియాడారు.కోటప్పకొండ పండగ విజయవంతమవుతుందన్నారు. రాష్ట్రంలో నదులు, కొండలతో పర్యాటకానికి మంచి అవకాశాలున్నాయని సిఎం చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారన్నారు. ఈ సందర్భంగా రూ.3 కోట్లతో నిర్మించిన స్విమ్మింగ్‌పూల్‌ను ప్రారంభించారు. స్పీకర్ కోడెల శివప్రసాదరావు మాట్లాడుతూ బ్రహ్మాండమైన కోటప్పకొండ పండగ 19, 20 తేదీల్లో నిర్వహించేందుకు ఇది నాందని తెలిపారు. రోడ్డుషోతో విద్యార్థులు సందడిగా ర్యాలీ చేయడం ఆనందంగా ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణకు, పర్యాటకానికి పెద్దపీట వేసి కోటప్పకొండను అభివృద్ధి చేశామని చెప్పారు. కోటప్పకొండ రాష్ట్రంలోనే ఉన్నత స్థాయిలో అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రపంచంలో ఆస్ట్రేలియాలోని సిడ్నీలో అమెరికాలోని కాలిఫోర్నియాలో ఇలాంటి పండుగ నిర్వహించారని, మన దేశంలో కోటప్పకొండ వద్దే ఈ పండగ నిర్వహించడం గర్వకారణమన్నారు. కోటప్పకొండ పండగకు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాడు, గవర్నర్ నరసింహన్, మంత్రులు, ఇతర ప్రముఖులు హాజరవుతారని చెప్పారు. ఈ సందర్భంగా హార్ట్‌ఎయిర్ బెలూన్, హెలీకాప్టర్లతో వింతవింతగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ప్రజల ఆనందం కోసమే పండగను నిర్వహిస్తున్నామని, ఖర్చు లేకుండానే అందరూ ఆనందం పొందొచ్చున్నారు.

కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఎన్.సుబ్బరాయగుప్త, దివ్యాంగుల కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ కోటేశ్వరరావు, పర్యాటక శాఖ జెడి మల్లికార్జునరావు, శాప్ ఛైర్మన్ అంకమ్మచౌదరి, ఎమ్మెల్సీ సునీత, టిడిపి నాయకులు వేల్పుల సింహాద్రియాదవ్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.


ఆకట్టుకుంటున్న కొండ నమూనా


వివిధ వేషధారణలో కళాకారులు


కోలాటం చేస్తున్న కళాకారులు



మానవహారంలా నిల్చున్న విద్యార్థులు, కేరింతలు కొడుతున్న విద్యార్థులు


డప్పు వాయిస్తున్న కళాకారులు